వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 10 డిసెంబర్ 2024

# కేశాపురం గ్రామంలో నీటి సమస్య పరిష్కారం



**చిన్నమండెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం, మంత్రి చిన్నమండెం మండలం, దేవళంపేట, కేశాపురం గ్రామంలో నూతనంగా వేసిన బోరుకు మోటార్ బిగించి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి గ్రామానికి నీటి సరఫరా చేసి శాశ్వత నీటిసమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో నూతన బోర్లు వేయడం జరిగిందని ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామానికి బోరు వేసి నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కేసాపురంలోని పాలేటమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామానికి నీరు వదలడం జరిగింది. దీంతో కేసాపురం గ్రామ ప్రజలు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎస్పీడీసీఎల్, ఎస్ఇ రమణ

**చిన్నమండెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా ఏపీఎస్పీడీసీఎల్, ఎస్ఈ గా బాధ్యతలు స్వీకరించిన రమణ సోమవారం చిన్నమండెం మండలంలోని కేశపురం గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని రైతులకు ఎటువంటి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయనకు సూచించారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి తెలిపారు.

# ప్రజా ప్రభుత్వం అనేందుకు రెవెన్యూ సదస్సులే నిదర్శనం

### భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు... 45 రోజుల్లో భూ సమస్యల అర్జీలకు పరిష్కారం... జిల్లా ఇంచార్జి మంత్రి సవితమ్మ





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 09 ప్రభాతవార్త**
ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలల కాలంలోనే ప్రజా ప్రభుత్వం అనిపించుకునేందుకు రెవెన్యూ సదస్సులే నిదర్శనమని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల్ రెడ్డితో పాటు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సంస్థలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 45 రోజుల్లో వినతులకు పరిష్కారాలు చూపుతామని పిలుపునిచ్చారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయని అన్నారు.. కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యల పైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే సందర్శకులతో దురుసుగా ప్రవర్తించొద్దని మంత్రి సవిత స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ఐదు నెలల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఒకవైపు పల్లె పండుగ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకురాడానికి సీఎం చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత తెలిపారు. 5 నెలల కాలంలో 5 సార్లు చేనేతపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారన్నారు. 10 వేల కోట్ల పెట్టుబడులతో నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొస్తున్నామన్నారు. మైలవరంలో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. థ్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర రుణ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. నేతన్నలకు ఆరోగ్య బీమా పథకం అందజేయబోతున్నామన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం మేర జీఎస్టీ రియింబెర్స్ మెంట్ ఇవ్వబోతున్నామన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు విక్రయించడానికి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మికుల్లో ఏర్పడిందని మంత్రి తెలిపారు. బీసీల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన బడ్జెట్ లో భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. బీసీ యువతకు ఉపాధి కల్పనకు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయనున్నామన్నారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ సమస్యల తన దృష్టికి తెచ్చిన తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పాటు బదుతున్నారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలలో అధిక శాతం భూ సమస్యలు ఉండడం చేత..వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సువర్ణావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. జేసి అదితి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో ఈ నెల ఆరవ తేదీ నుండి అన్ని మండలాల్లో ఈ రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వచ్చే అర్జీలలో దాదాపు 70 శాతం భూ సమస్యలే ఉన్నాయన్నారు. తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని ప్రజలనుద్దేశించి అన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ, అటవీ, దేవాదాయశాఖ అధికారులు, బీసీ కార్పొరేషన్ అధికారులు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ అర్జీలపై స్పందించి

# సమస్య పరిష్కరించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**చిన్నమండెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి సోమవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారి పల్లెలో తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా భూ సమస్యలు ఉండకూడదని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా బాధితుల సమస్యలను ఆకడికక్కడ పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకొని పని చేయాలన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చెక్



**కమలాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం కమలాపురం మండలం పరిధిలో చిన్నచెప్పలి గ్రామంలోని సచివాలయం ఆవరణలో గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కమలాపురం ఎమ్మెల్యే పి.కృష్ణచైతన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా సీఎం సందేశాన్ని తహసీల్దార్ చదివి వినిపించగా ప్రజల నుంచి అందిన అర్జీలను మంత్రి స్వీకరించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఇక నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా, రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులు గ్రామీణ ప్రజలకు, రైతులకు గొప్ప సదవకాశమని వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు మన రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక వనరులను, సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రానికి సరిపడా నిధులను తెప్పించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం గొప్ప పరిణామమన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రజలు అనుభవించిన కష్టాల నుంచి బయట పడతామన్న కాంక్షతో ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సమస్యలు అత్యధిక శాతం ఉందని పేద రైతుల భూ సమస్యలు తీర్చువారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజా ప్రతినిధి, సమన్వయం, జవాబుదారి తనంతో పని చేస్తేనే గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 శాతానికి పైగా అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్నారు. ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా అర్జీదారులు అందించిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. మీ భూమి మీ హక్కు సదస్సులను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవోజాన్ ఇర్విన్, మండల స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్ బాబు, ల్యాండ్స్ సర్వే ఏడీ మురళీకృష్ణ, తహసీల్దార్ శివరామిరెడ్డి, ఎంపీడీవో జ్యోతి, రెవెన్యూ టీం మెంబర్లు, స్థానిక నాయకులు, అర్జీదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు ఇవ్వాలి....జనవరిలో అర్హులందరికీ కొత్త ఇల్లు మంజూరు... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రామాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**
అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. మన జిల్లాలో మంచి అనుభవం గల అధికారులు పనిచేస్తున్నారని వీఆర్వో నుంచి ఆర్డీవో వరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించినట్లయితే పేదలకు న్యాయం చేయవచ్చునన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి పేదలకు న్యాయం చేయడం జరుగుతుందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో జిల్లాలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రతి మండలంలో నెలకు ఒకసారి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీకి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలం పూర్తవుతుందని ఈ ఆరు నెలల కాలంలో చాలావరకు భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకునేవారని అలా కాకుండా అధికారులు బాధితుల సమస్యలు ఏ టైం లోపల పరిష్కరిస్తామో వారికి ఖచ్చితమైన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కరించాలన్నారు. అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. అధికారులు బాధితులను చీదరించుకోకుండా వారిని సోదర భావంతో పలకరించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని ఇప్పటినుంచే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలకు వెళ్లి నీటి సమస్యను గుర్తించి అక్కడ ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందుతున్నారని ఈ పథకంలో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. ఇకనుంచి ప్రతి మండలంలో నెలకు ఒకసారి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ రామాంజనేయులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై విచారణ

**చాపాడు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**
గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హత లేకపోయినా పింఛన్లు పొందుతున్నారనే ఫిర్యాదుతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో బోగస్ లబ్దిదారులను గుర్తించడంలో భాగంగా పైలట్ ప్రాజెక్టు సర్వేలో మండలంలోని లక్ష్మీపేట సచివాలయాన్ని ఎన్నుకున్నట్లు ఎంపీడీఓ వీరకిషోర్ తెలిపారు. ఈ ధృవీకరణ కార్యక్రమం నందు ఎంపీడీఓ స్థాయి అధికారుల నుండి సచివాలయంలోని విద్యా సంక్షేమ అధికారులతో పది బృందాలుగా ఏర్పడి లక్ష్మీపేట, వీర భద్రపురం, కేతవరం గ్రామాలలో సోమవారం 400పింఛన్లకు గాను 380 మంది పింఛన్ లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి 13 ప్రశ్నలతో కూడిన ధృవీకరణ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఎంపీడీఓ రమణా రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగభరత్ రెడ్డి అధికార బృందం పాల్గొన్నారు.

# రేపే సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### ఈనెల14 న ఎన్నికలు అదే రోజు అధ్యక్షుల ఎన్నిక

**రాజంపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిరాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఈనెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో భాగంగానే కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలో ఈ నోటిఫికేషన్ లను ఈనెల 11న జారీ చేసి ఈనెల 14న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ శాఖ సి .ఈ మల్లికార్జున రేడ్డితెలిపారు. ఎన్నికలు జరిగిన రోజునే నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్ష లను కూడా ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. సోమవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ కడప జిల్లాలో 205 చెరువులకు అన్నమయ్య జిల్లాలో 167 చెరువులు సంబంధించి ఎన్నికలుజరుగుతాయని తెలిపారు.ఈ ఎన్నికలు100 ఎకరాలు పైబడి ఆయికట్టు ఉన్నచెరువులకు మాత్రమేనీటి సంఘాల ఎన్నికలు జరుపబడతాయన్నారు.ఈనెల 14న ఆయా చెరువు సంఘాలకు సంబంధించి ఉదయం టిసి సభ్యులను ఎన్నుకుని వారి ఎన్నిక మధ్యాహ్నం ఒంటిగంటకు ముగించి ఆ తరువాత అదే రోజు మూడు గంటలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, ఉపాదక్షులను ఎన్నుకోవడంజరుగు తుంద నీ తెలియజేశారు. దీనికిగాను అన్నమయ్య జిల్లాలో 46వేల 823 మంది పురుష ఓటర్లు 15 వేల 369 మంది మహిళ రైతు ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ,62192 మంది ఇరువురి రైతుల ఓటర్లు కలిసి ఈ ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకోనున్నారని తెలియజేశారు. ఈ నీటి సంఘాలకు సంబంధించి చిన్న చెరువులకు 6 మంది టీ.సీలను, పెద్ద చెరువులకు 12 మంది టీ.సీలను ఈ నెల 14న ఉదయం ఎన్నుకుని మధ్యాహ్నంఈ టి సి సభ్యుల ద్వారా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ నీటి సంఘాల ఎన్నికలతో చెరువు ఆయకట్టు రైతులకు మహర్దశ రానుందని అదేవిధంగా చెరువులు కూడా అన్ని మరమ్మత్తులతో మహర్దశను పొందనున్నట్లు వీటి అభివృద్ధికి ఈ సంఘాల అధ్యక్షులు సభ్యులు కృషి చేస్తారన్నారు. ఇటీవల కురిసిన పెంగిల్ తుఫానుకు రెండు జిల్లాల్లోని సుమారు 80 మేర చెరువులు నిండాయన్నారు. చెరువు కింద ఆయకట్టు భూములన్ని సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. నీరుఎక్కువగా చేరని చెరువులకు కూడానీటిని నింపేందుకు సంబంధిత శాఖ అధికారులు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రెండు జిల్లాల్లో కలిపి 372 సాగునీటి చెరువు సంఘాలకు ఈనెల 14న ఎన్నికలు జరుగుతాయని ఈ రెండు జిల్లాల్లోనూ సుమారు 1,50,000 మంది ఓటు హక్కు కలిగిన ఆయకట్టుదారులు సాగునీటి ఎన్నికలలో పాల్గొని టి సి సభ్యులను అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందనిఆయన తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి మీ ముందుకే ప్రభుత్వం వచ్చింది

### పుట్టా సుధాకర్ యాదవ్

**ఖాజీపేట, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**
భూ సమస్యల పరిష్కారానికి రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేదని అధికారులు, ప్రభుత్వమే మీ దగ్గరకి వచ్చిందని మీరు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు మండలంలోని త్రిపురవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు హరినాథ్ రెడ్డి గజమాలతో సత్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో శాసనసభ్యులు పుట్టా మాట్లాడుతూ భూ సమస్యలు, రహదారుల సమస్యలు, ఇళ్ల లేని పేదల ఇంటి సమస్యలు ఏదైనా సరే సదస్సుల ముందుకి తీసుకొని రావాలని అన్ని సమస్యలకి సదస్సుల అనంతరం త్వరితగతిన పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని గత ప్రభుత్వం మాదిరి అవినీతి అరాచకాలు చేసే ప్రభుత్వం కాదు అభివృద్ధి చేసే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహబూబ్ బాషా, ఆర్ఐ రవి, తేదేపా మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు చంద్ర ఓబుల రెడ్డితో పాటు పెద్దఎత్తున తేదేపా శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# మిడ్ డే మీల్స్ పై విచారణ చేపట్టిన అధికారులు

**సిద్దవటం, డిసెంబర్, 9 ప్రభాతవార్త:**
మండలంలోని పోలీస్ పటాలయంలో డిసెంబర్,7 తేదీన జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల, పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు, మధ్యాహ్నం అందిస్తున్న భోజనం నాణ్యత లోపం ఉందని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు మిడ్ డే మీల్స్ నాణ్యత లోపం గుర్తించి సోమవారం విచారణ చేపట్టారు విద్యా కమిటీ సభ్యులు వంట ఏజెన్సీ వారిని పలుమార్లు మందలించి నాణ్యత పెంచాలని తెలియజేసిన వారిధోరణి మారలేదని విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేదని వెంటనే తొలగించాలని వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి2 అరుణ మాట్లాడుతూ మెనూ లోపం ఉందని పలువురు ఫిర్యాదు చేయడంతో అధికారులు ఆదేశాలతో విచారణ జరిపి, నివేదిక, జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించామనిఆమె అన్నారుఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ తాసిల్దార్ మాధవి లత,, ఇంచార్జ్ ఎంపీడీవో, మొహతాజ్ యాస్మిన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ప్రసాద్, హెడ్మాస్టర్, నాగ ముని రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ హరి, కృష్ణయ్య, కో ఆప్షన్ సభ్యులు కృష్ణ యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# 32మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**
స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం నాడు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో 32మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు సురేష్ బాబు, హేమలత, రోషిణిలు తెలిపారు. గర్భవతులకు అవసరమైన స్కానింగ్, రక్తపరీక్షలు, యూరిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేశామన్నారు. మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, విజయకుమారి, శాంతకుమారి, బయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

: గ్రామోత్సవం వెంట అలరించిన సాంస్కృతిక కార్యకక్రమాలు

:పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన అయ్యప్పస్వామి



**బద్వేలుఅర్బన్ , డిసెంబర్9 ప్రభాతవార్త :**

పట్టణంలోని షిరిడిసాయినాథ ఆలయం ఎదురుగా వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం తెల్లవారుజామునుంచే ఆలయ ధర్మకర్త, రిటైర్డ్ ఆర్అండ్బి సీఈ భూమిరెడ్డి రాజగోపాల్రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వివిద రకాల ప్రత్యేకపూజలను వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు మరియు అయ్యప్ప స్వామి మాలదారులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయకర్పూరంసమర్పించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం సాయంకాలం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఆలయ ప్రాంగణం నుంచి ప్రత్యేక రథంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో వేలాదిమంది అయ్యప్ప భక్తుల నామస్మరణతో పట్టణమంతా మార్మోగింది. అడుగడుగునా అయ్యప్పస్వామి పలు ప్రధాన రహదారులలో భక్తులు మంచినీరు వారుపోసి కాయకర్పూరం సమర్పించుకున్నారు. జిల్లాలో మరెక్కడా లేని విధంగా అయ్యప్పస్వామిగ్రామోత్సవం నిర్వహించడం వలన స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. పలువురు భక్తులు, ఆలయ కమిటి ప్రసాదాలు దారి వెంబడి ప్రత్యేక ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు గంగసాని వేణుగోపాల్రెడ్డి, తుమ్మిశెట్టి వెంకసుబ్బయ్య, రామసుబ్బారెడ్డి, ఎస్. వెంకటసుబ్బయ్య, చలమల వెంకటసుబ్బారెడ్డి బోవిళ్ల యానాదిరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, కాంట్రాక్టర్ రాజారెడ్డి, చిన్నపరెడ్డి, ఆర్అండ్బి డాక్టర్ వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, పొట్టి సుబ్బారెడ్డి, కామిరెడ్డి సుధాకర్రెడ్డిలతో పాటు పలవురు అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొన్నారు.



## ఆవోపా కమిటి సేవలు అభినందనీయం

: స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య



**బద్వేలు అర్బన్ ,డిసెంబర్9 ప్రభాతవార్త :**

బద్వేలు పట్టణంలో 12 సంవత్సరాలు పైబడి ఆవోపా కమిటి అధ్యక్షులు నూకల రెడ్డెయ్య మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో పట్టణంలో ఉన్నటువంటి నిరుపేద వైశ్యులను గుర్తించి ప్రతి నెలా రూ.300 పెన్షన్, ఉచిత మందులు మరియు దసరా, సంక్రాంతి పండుగ రోజులలో వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమైన విషయమని స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అన్నారు. భవిష్యత్తులో ఆవోపా కమిటి ఆధ్వర్యంలో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే నిరుపేద వైశ్యుల స్వయం ఉపాధి కొరకు ఆర్యవైశ్య కార్పోరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు వచ్చేలా తనవంతు కృషిచేస్తామని అనంతరం నిరంతరాయంగా నిరుపేదలకు సేవలందిస్తున్న ఆవోపా కమిటి అధ్యక్షులు రెడ్డెయ్య, సివి.నాగేశ్వరరావు, కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన పరిటాల వెంకటసుబ్బయ్యకు ఆవోపా కమిటి సభ్యులు వాసవిమాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆవోపా స్టేట్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ చప్పరపు సుబ్బారావు, మాధవిలత, శ్రీవాణి, సుప్రజ, పలువురు ఆవోపా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## స్కూల్లో డిజిటల్ బోర్డ్ ధ్వంసం

**మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త.**

మండలంలోని సిటిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని తరగతి గదిలో డిజిటల్ బోర్డ్ ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై హెచ్ఎం ఆంజనేయులు మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాలు శనివారం సాయంత్రం సిటిఎం జడ్పీ హైస్కూల్ లోని అన్ని తరగతి గదులకు తాళాలు వేసి, ఉపాధ్యాయులు ఇళ్లకు వెళ్లిపోయారు. ఆదివారం సెలవు దినం కావడంతో, సోమవారం ఉదయమే పాఠశాలకు వచ్చిన కొందరు విద్యార్థులు, ఏడో తరగతి గది తలుపుల తాళం పగల గొట్టి ఉండడాన్ని గమనించి, వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న హెచ్ఎం ఆంజనేయులు ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదిని పరిశీలించగా, సుమారు లక్ష రూపాయల విలువగల, విద్యార్థులకు పాఠాలను బోధించే డిజిటల్ బోర్డ్ పూర్తిగా ధ్వంసం అయినట్లు నిర్ధారించారు. తరగతి గది చుట్టుపక్కల మద్యం తాగిన ఆనవాళ్లు కనిపించడం, ఖాళీ మద్యం సీసాలు పడవేసి ఉండడాన్ని గుర్తించారు. పాఠశాలలోకి అక్రమంగా ప్రవేశించి మద్యం సేవించిన దుండగులు ఈ చర్యకు పాల్పడి ఉంటారని భావించారు. ఈ విషయమై మదనపల్లె తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్సై చంద్రమోహన్ పాఠశాలకు చేరుకుని తరగతి గదిని డిజిటల్ బోర్డ్ ను పరిశీలించారు. హెచ్ఎం ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఆకతాయిలు మరో తరగతి గది తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారని హెచ్ఎం వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భాషా, సాహిత్య సంపద పరిరక్షణ బాధ్యత అందరిదీ

**కడప, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతే కాకుండా గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, సంచాలకులు పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

; మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని తాత్కాలిక ఆక్రమిత నిర్మాణాలతో పాటు, రోడ్డు కనిపించని విధంగా ఏర్పాటు చేసుకున్న బోర్డులు,వ్యాపార ప్రకటనలతో కూడా బోర్డు లను మూడు రోజుల లోపు స్వచ్ఛంధంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి హెచ్చరించారు. సోమవారం ఉదయం ఫీల్డ్ విజిట్ లో భాగంగా ఆయన పోరుమామిళ్ల బైపాస్ రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్రమిత నిర్మాణాలు తొలగించని యెడల పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా బైపాస్ రోడ్డు నందు చెత్త వేయరాదనీ ఇదివరకే చెప్పడం జరిగిందని, సీమాంక్ హాస్పటల్ పక్కన గల నీటికుంటలో మాత్రమే వేయవలెనన్నారు .నిబంధనలు ఉల్లంఘించినట్లైతే 2000/ జరిమానా విధించడం వెళుతుందన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి తాళిబొట్టు, బట్టలకు ఆర్థిక సాయం చేసిన అతికారి కృష్ణ

**సిద్దవటం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం అలిశెట్టి పెంచల సుబ్బయ్య కుమార్తె వివాహానికి రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ తాళిబొట్టు, బట్టల కోసం రూ.10వేలు పంపించగా ఈ మొత్తాన్ని శనివారం మాజీ ఉప మండలాధ్యక్షుడు మాసా బాలకృష్ణ, యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్ల చేతుల మీదుగా పెంచల సుబ్బయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కృష్ణయ్యకు మా సిబ్బంది చెప్పగానే మా కుమార్తె పెళ్లికి తాళిబొట్టు, బట్టలకు సహాయం చేసినందుకు ఆయనకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ చలపాటి చంద్ర, అవ్వారు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించుకోవాలి

**ఓబులవారిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం ప్రజా అవసరాల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీధర్రావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్డే సందర్భంగా ఆయన అధికారులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జనవరి 8న రెవెన్యూ సదస్సులు మండల వ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం పలు సమస్యలు వినతిపత్రాల ద్వారా వచ్చాయని వాటిని వారం రోజుల్లో ఒక పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రెడ్డి ప్రసాద్, సర్వేయర్ నాగజ్యోతి, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వై.కోటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



**ఓబులవారిపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం వై.కోట గ్రామంలో రూ.30లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అన్ని విధాలా గ్రామాలకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోట కూటమి నాయకులు రైల్వేకోడూరు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 17వ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ పోటీలు

**సిద్దవటం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

మానసిక ఉల్లాసం కోసం, దేహదారుధ్యానికి పోలీసులకు క్రీడా పోటీలు ఎంతో అవసరమని జిల్లా ఇన్ఛార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్లో ఇన్ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప ఆధ్వర్యంలో జరిగిన 17వ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం జిల్లా ఇన్ఛార్జి ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కపోతాలను ఎగురవేసి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ను ప్రారంభించిన ఆయన వంద మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెం, క్రికెట్, లాంగ్జంప్, షాట్ఫుట్, షటిల్, వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తుంటారని ముఖ్యంగా ఏపీఎస్పీ పోలీసులు వారి కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తుంటారన్నారు. విధి నిర్వహణలో 24 గంటల పాటు డ్యూటీ నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్న పోలీసులకు ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడా స్పూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు, వెంకటరెడ్డి, ఎం.తియోపిలస్, పీఎన్డీ ప్రసాద్, యూనిట్ డాక్టర్ దివ్యారాణి, ఆర్ఐ అలీ బాషా, కేవీబీ వర్మ, సి.ఆర్.కె.రాజు, కె.నాగరాజు, ఆంజనేయులు, గోవిందరాజు, పీటీ ప్రసాద్, కృష్ణయ్యలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

**తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో రైతులు, కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రత్యేక అధికారి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ పిలుపునిచ్చారు. సోమవారం తహసీల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని కొటాలలో జరిగిన రెవెన్యూ సదస్సులలో రైతులు 18 సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో భూముల సర్వేకి సంబంధించి 2, రెవెన్యూ 16 సమస్యలు వచ్చాయి. సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె సబ్ రిజిస్ట్రార్ ఉదయ్కిరణ్రెడ్డి, డీటీ రవీంద్ర, ఆర్ఐ ముద్దుకృష్ణ, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## బీసీల సమస్యలను గుర్తించండి

**తంబళ్లపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



మండలంలోని 21 పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది సర్వే ద్వారా బీసీల సమస్యలను గుర్తించాలని ఎంపీడీవో ఉపేందర్రెడ్డి ఆదేశించారు. సోమవారం అధికారులతో జరిపిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలో 33 బీసీ వర్గాలలో వారి ఆర్థిక పరిస్థితి, ఆర్థిక పరిపుష్టికి భవిష్యత్తు ప్రణాళిక ఇతరత్రా సమస్యలపై కూలంకషంగా నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా మారుమూల గ్రామాలలో సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో పంచాయతీల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమీక్షలో ఈఓఆర్డీ దిలీప్కుమార్ నాయక్, ఏఈ హరినాథ్, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అబద్దాలు, మాయమాటలే



**కమలాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం అబద్దాలు మాయ మాటలతో ప్రజలను మోసగించి అధికారం చేపట్టిందని వైసీపీ జిల్లా అధ్యక్షులు, కమలాపురం మాజీ శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్రెడ్డి అన్నారు. కమలాపురంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి ప్రజలనఉ మోసం చేసి తిరిగి అధికారంలోకి రాగానే చంద్రబాబు నిజస్వరూపం బయట పడిందని గతంలో మాదిరిగానే మోసం మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని అనంతరం వాగ్దానాలు మరిచిపోయారని విమర్శించారు. మైనింగ్ వ్యవస్థహస్తవ్యస్తమైందని అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఆన్లైన్ ద్వారా పర్మిట్లు జారీ చేసిన పరిస్థితి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి రెండు వేల జనాభాకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తే ఈ ప్రభుత్వం ఒక్క గింజ కూడా కొనలేదని మండిపడ్డారు. ప్రజలు ఇది చేతకాని ప్రభుత్వం, అసమర్ధ ప్రభుత్వమని దుర్మార్గపు పాలన అని గ్రహించి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారని జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజుపాలెం సుబ్బారెడ్డి, సుమిత్ర రాజశేఖర్రెడ్డి, ఛైర్మన్లు శ్రీనివాసులు రెడ్డి, సాదిక్, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల కోసమే రెవెన్యూ గ్రామ సభ




**పెండ్లిమర్రి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తగిరిపల్లె గ్రామ పంచాయతీలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనురాధ మాట్లాడుతూ రైతుల సమస్యల కోసమే రెవెన్యూ గ్రామసభ నిర్వహించామన్నారు. రైతుల సమస్యలు అర్జీలు వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. సమస్యలు రైతు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, ఆర్ఐ శ్రీనివాసులు, ఈవో సురేష్కుమార్రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నందిమండలంలో వైభవంగా గ్రామోత్సవం

**పెండ్లిమర్రి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండల గ్రామంలో గురుస్వామి పంగా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైభవంగా సోమవారం గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆటల పాటలతో కన్నె స్వాములతో వైభవంగా ఊరేగించారు. మంగళ వాయిద్యాలతో బాన సంచాలతో అయ్యప్ప స్వాములు బారీగా పాల్గొని ఊరేగించారు.

## మమ అనిపించిన సర్వసభ్య సమావేశం



**చిట్వేలి,డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

మండల ప్రజల సమస్యలను చర్చించి ప్రగతిని సాధించవలసిన మండల సర్వసభ్య సమావేశం మమ అనిపించే విధంగా జరిగిందని విమర్శలు వినబడుతున్నాయి. సోమవారం ఎంపీడీవో సభ భవనంలో ఎంపీపీ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు దూరమయ్యారు. కోరం ఉంటేనే సభను నిర్వహించవలసిన అధికారులు ఇబ్బందిని ఎలా అధిగమించారన్న ప్రశ్నలు వినబడుతున్నాయి. హాజరైన అధికారులు తమ పరిధిలోని పురోగతిని చేపట్టే ప్రణాళికలను చదివి వినిపించారు. రెవెన్యూ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి,విద్యుత్ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. ముందు నిర్వహించిన సమావేశంలో చర్చించిన ఇబ్బందులను అధిగమించడంలో అలసత్వం ఎందుకన్న విమర్శలు వినబడ్డాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖాదీ బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ సి కార్పోరేషన్ డైరెక్టర్ అనితా దీప్తి, ఎంపీడీవో మోహన్, వివిధ శాఖల అధికారులు సిఐ వెంకటేశ్వర్లు, సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కలికిరి వీఆర్ఓల సంఘం అధ్యక్షునిగా సురేష్కుమార్రెడ్డి

**కలికిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**





కలికిరి మండలం వీఆర్వోల అధ్యక్షునిగా మర్రికుంటపల్లె వీఆర్వో ఎన్.సురేష్కుమార్రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కలికిరి తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో వీఆర్ఓల సంఘం కార్యవర్గ ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం వీఆర్ఓల సంఘం అధ్యక్షునిగా ఎన్.సురేష్కుమార్రెడ్డిని ఉపాధ్యక్షులుగా టి.ప్రసాద్రెడ్డిని, కార్యదర్శిగా నరేష్కుమార్, సంయుక్త కార్యదర్శి శిల్పాకుమారి, కోశాధికారిగా గౌరీ, ఉపకోశాధికారిగా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. అనంతరం కార్యవర్గం ఎంపిక నియామక పత్రాలను తహసీల్దార్ మహేశ్వరీభాయ్కి అందజేశారు. అనంతరం వీఆర్ఓల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వీఆర్ఓల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కార దిశగా కార్యవర్గం పనిచేస్తుందని సభ్యులు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల కార్యక్రమం విజయవంతం



**కలికిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కలికిరి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమ్యల పరిష్కార వేదిక కార్యక్రమం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆధ్వర్యంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లోని రైతులు, ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలపై అర్జీల రూపంలో తహసీల్దారుకు విన్నవించారు. ఆ సమస్యలను తహసీల్దార్ సానుకూలంగా స్పందించి కొన్ని సమస్యలను తమ సిబ్బంది ద్వారా అక్కడికక్కడే అర్జీదారుల సమక్షంలో పరిష్కరించారు. మరికొన్నింటిని తన సిబ్బందితో గ్రామాల్లో పర్యటించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సమస్యలపై రైతులకు, ప్రజలు తమను సంప్రదించవచ్చన్నారు. పత్తేగడ పంచాయతీలో రెవెన్యూ సమస్యలపై కలికిరి మండలం మాజీ ప్రత్యేక ఆహ్వానితులు కె.సహదేవరెడ్డి, తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్రెడ్డి, పలువురు రైతులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను పంచాయతీల్లోని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పేర్కొన్నారు. ఎసోఎమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఈనెల 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6వ తేదీ కలికిరి పంచాయతీ రెడ్డివారిపల్లె రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఆ సదస్సులో ప్రజల నుంచి 29 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్తెలిపారు. ఈనెల 10న మర్రికుంటపల్లెలో పంచాయతీలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యపై రైతులు, ప్రజలు సదస్సులకు వచ్చి అర్జీల రూపంలో సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని ఆన్లైన్ చేయించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులపై ఇప్పటికే తమ వీఆర్ఓల ద్వారా సదస్సు ముందు రోజు దండోరా వేయించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## నేడు పెద్ద జొన్నవరంలో రెవెన్యూ సదస్సు

**దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. గతంలో ఇచ్చిన మేరకు కాకుండా కొత్తగా రెవెన్యూ సదస్సులకు తేదీలు నిర్ణయించామని 10న పెద్దజొన్నవరం, 11న ఇడమడక, 12న జిల్లెల్ల, 13న మదిరేపల్లి గ్రామంలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు ఈ రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని కోరారు.

## ఖాదీ చైర్మన్ కేకే చౌదరికి ఘనంగా స్వాగతం




**చిట్వేలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఖాదీ గ్రామీణ అభివృద్ధి బోర్డ్ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా సోమవారం మండలానికి విచ్చేసిన కేకే చౌదరికి మండల కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రధాన వీధులలో వందల సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచి పేల్చి తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా కేకే చౌదరి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి నమ్మకంతో పదవిని కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎదుగుదలకు సహకరించిన నియోజకవర్గ మండల నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపారు. మండల అభివృద్ధిలో తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యల మీద అధికారులతో చర్చించారు. అధికారులు ప్రజలకు సమన్వయంతో సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అనీతా దీప్తి, రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు, ఆది లక్ష్మమ్మ, అడ్వకేట్ బాలాజీ,అనంతయ్య,కాకర్ల నాగార్జున, వెంకటేష్ రాజు, బాలకృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, చంద్రమోళి, పెంచలయ్య, సుదీర్రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 15లోగా పంటల భీమా నమోదు చేసుకోవాలి

**దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



మండల పరిధిలో రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలను ఈ నెల 15వ తేది లోగా ప్రీమియం చెల్లించి పంటల భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతకుంట, సంగటిదిమ్మాయి పల్లె, మీర్జఖాన్ పల్లె గ్రామాల్లో వివిధ రకాల పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. అలాగే పంట భీమా చేయించుకొనే సమయంలో రైతుకు అవసరం అయిన పంట నమోదు పత్రాన్ని అందజేశారు. వరి, శనగ, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న, మినుము, నువ్వు పంటలకు పంటల భీమాకు అవకాశం ఉందని ఈ నెల 15వ తేది లోగా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పైపులైను మర్మత్తులు చేయారా



ఒంటిమిట్ట డిసెంబర్9 ప్రభాతవార్త:

ఇరిగేషన్ ఈఈ కార్యలయాన్ని ముట్టడిస్తేకానీ ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించే పైపులైను కు మర్మత్తులు పనులు చేయారా అని రాష్ట్ర మాజీ డైరక్టర్, రాజ ంపేట నియెజకవర్గ టిడిపి నాయకులు కోమరా వెంకటసరసయ్య తెలిపారు. గత ప్రభుత్వం లో మొద్దు నిద్రపోయిన జిల్లా ఆదికార యంత్రాంగ ం ఆలగే ఇరిగేషన్ ఈఈ కార్యలయం ఒంటిమిట్ట మండలంలో గడచిన నాలుగు సంవత్సరాలుగా నెలకొన్న కరువుకు కారణమయ్యారన్నరు. శ్రీరామ ఎత్తిపోతల పథకం పంపింగ్ మెటర్ల నిర్వహణకు కూడా నిదులు మంజురు చేయించలేని జగన్‌రెడ్డి ఆసమర్ధ ప్రభుత్వంలో ఆసమర్దంగా పని చేసిన ఇరిగేషన్ ఆదికారులు ఆలాగే మొద్దు నిద్ర నటిస్తూ ఒంటిమిట్ట మండల రైతులను నట్టేట ముంచుతున్నరన్నారు. గత ప్రభుత్వంలో పట్టించుకునే నాదుడు లేకపోవడంతో ఆదికారులు కూడా యదారాజా తధా ప్రజా అంటూ ఒంటిమిట్ట మండలాన్ని కరువు కాటకాలకు నిలయంగా మార్చారు. ఇరిగేషన్ ఈఈ తమ వైఖరి మార్చుకోకపోతే ఒంటిమిట్ట మండల రైతులు కచ్చితంగా ఈఈ కార్యాలయాన్ని ముట్టడించడం తద్యమని తెలిపారు. సుమారు 40 రోజు కావస్తున్నది మెటరు పని చేయక. కారణం తిరిగి ఫైప్‌లైన్ డ్యామేజ్ కావడమే. పగిలిపోయిన పైపులైను మర్మత్తుకు మూడు రోజులు పని చేస్తే పూర్తి చేయవచ్చు. ఆదికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ ఆదికారులను మండల రైతాంగం నాన్న శాపనార్ధాలు పెడుతున్నరు. పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో ఆదికారులు ప్రకటించకపోతే కార్యాలయాన్ని రైతులతోముట్టడించం ఖాయమని తెలిపారు.

## చౌక దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

పెనగలూరు, డిసెంబర్09, ప్రభాతవార్త:

మండలంలో ఖాళీలు ఏర్పడ్డ 5 చౌక దుకాణాలకు శాశ్వత ప్రతిపాదికన అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్‌నైదియా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు. పూర్తిచేసిన దరఖాస్తులను రోస్టర్‌ను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని ఎన్ ఆర్ పురం ఎఫ్.పీ షాప్ నెంబర్ 01 కు ఓసి అభ్యర్థులు, దిగువ సిద్దివరం ఎఫ్.పీ షాప్ నెంబర్ 2 ఎస్సీ, నారాయణ నెల్లూరు ఎఫ్.పీ షాప్ నెంబర్ 10, బిసీ బి కు, పీరం వారి పల్లి, ఎఫ్.పీ షాప్ నెంబర్ 15, ఓసి ఉమెన్, ముద్రపల్లి ఎఫ్ పి షాప్ నెంబర్ 16 ఎస్సీ అభ్యర్థులు అప్లై చేసుకోవాలన్నారు. కావున పై తెలిపిన చౌక దుకాణం కు సంబంధించి అభ్యర్థులు ఇంటర్ పూర్తి చేసిన వారు రోస్టర్ పాయింట్ మేరకు దరఖాస్తులు తహసీల్దారు కార్యాలయము నందు సమర్పించి వలెనని వారిచ్చిన ప్రకటనలో తెలిపారు.

## బుజంగేశ్వర స్వామి దేవాలయంలో చోరీ



రైల్వేకోడూరు అర్బన్, డిసెంబర్ 9ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణ నడి బొడ్డున ఉన్న భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో చోరీ ఘటన చోటు చేసుకుంది. దొంగలు ఆలయంలోని హుండీని పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు తీసుకెళ్లిపోయారని ఆలయ అర్చకులు తెలిపారు. ఉదయం సుమారు 2:30 గంటల ప్రాంతంలో దొంగతనం జరిగిందని ఆలయ అర్చకులు అన్నారు. వారు మాట్లాడుతూ ఆరు నెలల నుండి ఉండి లెక్కింపు చేయలేదని, సుమారు హుండీలో నాలుగు లక్షలు రూపాయలు వరకు ఉండవచ్చని అంచనా వేశారు.. సోమవారం ఉదయం గుడికి వచ్చి చూస్తే ఉండి పగలగొట్టి ఉందని, కింద చిల్లర పడి ఉండటాన్ని గమనించి తక్షణమే పోలీసు వారికి సమాచారం ఇచ్చామని అన్నారు. చోరీ జరిగిన ప్రదేశాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు జయ ప్రకాష్ నారాయణ వర్మ,సంగరాజు శివరాజు, తోట శ్రీనివాసులు, పరిశీలించి ప్రభుత్వం ఇకనైనా శివాలయానికి ఒక సెక్యూరిటీగార్డ్‌ని ఏర్పాటు చేయాలని తెలిపారు. నిఘా నేత్రల కన్ను కప్పి హుండీ లోని నోట్లు మాత్రమే కజేయడం, గత కమిటీకి ఇప్పటి కమిటీకి విభేదాలు కూడా ఉన్నాయని, ఎప్పుడు జరగని చోరీ ఇప్పుడే జరగడం చూస్తే పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయని త్వరిత గతిన దొంగను పట్టుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై బి. నవీన్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆలయంలోని అర్చకుల సహాయంతో, అక్కడ వున్నటువంటి సిసి కెమెరాల ఆధారంతో దొంగను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## జేఎన్ టీయూఎ సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు గౌతమి విద్యార్థినుల ఎంపిక

ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త



గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం ఈసీఈ విద్యార్థిని సుస్మిత మరియు ద్వితీయ సంవత్సరం ఈఈఈ విద్యార్థిని వి. సుకన్య జెఎన్టీయుఎ వాలీబాల్ జట్టుకు ఎంపికైందని నెల్లూరు కావలి ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జెఎన్టియుఎ అంతర కళాశాలల వాలీబాల్ నందు ప్రతిభ కనబరచి సౌత్ జోన్ జట్టుకు ఎంపికైనారని ప్రిన్సిపల్ యం. రామసుబ్బమ్మ సోమవారం తెలిపారు. ఈ పోటీలు శనివారం 7న జరిగాయన్నారు. ఎంపికైన విద్యార్థినులను కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు శ్రీ నాగూర్ బి. రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూషా, ఫిజికల్ డైరెక్టర్ జి. ఓబయ్య వివిధ విభాగ అధిపతులు అభినందించారు.

## షెడ్డు తొలగించకుండా చర్యలు తీసుకోవాలి

పీలేరు డిసెంబర్ 09 ప్రభాతవార్త:

1985లో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రభుత్వం తమ గ్రామంలో నిర్మించిన షెడ్‌ను తొలగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని బోడుమల్లువారిపల్లి దళితవాడ ప్రజలు తహశీల్దారును కలసి వినతి పత్రం సమర్పించారు. సోమవారం పీలేరు మండలం, బోడుమల్లువారిపల్లి దళిత వాడకు చెందిన పలువురు వ్యక్తులు తహశీల్దారును కలిసి పరిస్థితిని వివరించారు. 120 ఏళ్లుగా తాము గ్రామంలో కాపురం ఉంటున్నామని, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గ్రామానికి చెందిన పశువుల ఆశ్రయం కోసం సర్వే నం 819/6బి1లో ఎస్సీ కార్పొరేషన్ తరఫున ఈ షెడ్ నిర్మాణం చేశారని అన్నారు. ఇందుకోసం అప్పట్లో గ్రామానికి చెందిన 10 మంది వ్యక్తులు ఒక్కొక్కరు రూ.300 వంతున ప్రోగు చేసి మొత్తం రూ.3000లు ఖర్చుతో దీనిపై గ్రామస్తులందరికీ హక్కు కల్పిస్తూ ఆర్. సిద్దరామయ్య భార్య ఆర్. కృష్ణమ్మ పేరున ప్రభుత్వ నిర్మించి ఇచ్చిందని చెప్పారు. ఇప్పుడు సదరు ఆర్. కృష్ణమ్మ, ఆమె కుమారుడు ఆర్. సత్య నారాయణ ఆ షెడ్ వారి భూమిలో ఉందని, ఆ షెడ్ తొలగించి భూమిని అమ్ముకోవాలని చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకుని ఆ షెడ్డు పై గ్రామస్తులకు శాశ్వత హక్కు కల్పించాలని గ్రామస్తులు తహశీల్దారుకు విన్నవించుకున్నారు.



## కరువు నివారణ నమూనా



గాలివీడు, డిసెంబర్ 9(ప్రభాతవార్త):

మండల పరిధిలోని అరవీడు పంచాయతీ రెడ్డఇవారిపల్లెలో ఐసీఆర్‌పీలు సుగుణ, మల్లీశ్వరి, కృష్ణవేణి, నాగరాణి సొంత పొలంలో డీఆర్‌పీ ఎం మోడల్ వేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మాట్లాడుతూ బీడు పొలంలో నేలను దున్నకుండా మూడు అడుగుల వెడల్పుతో ఒక అడుగు విస్తీర్ణంలో తూర్పు వైపు మొటిక పడమర వైపు సజ్జ ఉత్తరం వైపు అలసంద దక్షిణం వైపు అనప మధ్యలో ఒకసారి ఆముదం ఒకసారి కంది పెట్టుకోవాలన్నారు. అలాగే బీజామృతంతో విత్తనశుద్ధి చేసి విత్తన బంతులు తయారు చేసుకుని నేలలో తమ లేని సందర్భంలో కూడా వేసుకోవచ్చన్నారు. రైతులు ఇప్పటి వరకు ఏ పంటా పెట్టకుండా ఖాళీగా ఉన్న భూములలో ఈ విధానాన్ని పాటించి పొలం పెట్టినట్లయితే భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయన్నారు. తర్వాత సూర్యరశ్మి నుండి నేలలో ఉన్న సూక్ష్మజీవులను కాపాడవచ్చన్నారు. అడుగున ఉన్న సూక్ష్మజీవులు పై పొరకు చేరి మొక్కకు కావాల్సినంత ఆహారాన్ని అందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ ఇంచార్జ్ నరసింహ, మండల ఇంచార్జులు నాగరాజు, బండెల నాగరాజు, యశోదమ్మ, మండల ఐసీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు పదవుల్లో సమ్మచిత న్యాయం. బీసీలకు దక్కని పదవులు ఆశల్లో బీసీలు?

రైల్వే కోడూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఇరు పార్టీలు అన్ని వర్గాలకు పదవులను ఇచ్చిన విషయం విధితమే, ఈ నేపథ్యంలో బీసీలకు ఎటువంటి పదవి దక్కలేదని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గం ఇన్చార్జికి చైర్మన్ పదవి చిట్వేలి నాయకుడికి రాష్ట్ర పదవి మాలలో ఒకరికి మాదిగలలో ఒకరికి పదవులు దక్కిన విషయం విధితమే అత్యంత కీలకమైన రెండు వర్గాలైన ఒకటి క్షత్రియ రెండు బీసీలకు పదవులు రాలేదని నియోజకవర్గంలో రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి అత్యంత వెన్నుదన్నుగా ఉన్న బీసీలు క్షత్రియలకు ఏ పదవులు రాకపోవడం ఏంటని నియోజకవర్గంలో విశ్లేషించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మార్కెట్ కమిటీపై ముఖ్యమైన పార్టీ అధినేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు ముమ్మరంగా చేసుకుంటున్నారు. అయితే ఎవరిని ఈ పదవి వరిస్తుందో త్వరలోనే తేలిపోనుంది.

## రక్తహీతన సమస్య లేకుండా చూసుకోవాలి

వాల్మీకిపురం, డిసెంబర్ 09 ప్రభాతవార్త:



గర్భవతుల్లో రక్తహీతన సమస్య లేకుండా చూసుకోవాలని, ఎక్కడ రక్తహీనతతో మరణాలు సంభవించకూడదని కేర్ కంపానియన్ ప్రోగ్రాం జిల్లా అధికారిణి డాక్టర్ సంధ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు వైద్యులు, నర్సులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, శిశు మరణాలను తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మాతాశిశు మరణాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో పరీక్షలు చేయించుకుంటున్న గర్భవతులకు కాన్పు అయిన వెంటనే శిశువుల సంరక్షణపై అవగాహక కల్పించాలని సూచించారు. గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం, డాక్టర్లు రవి కుమార్, జ్ఞానేశ్వర్, హర్షిత రెడ్డి, సోని, మమత, ఆసిఫ్, హిమబిందు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతుల ఆరోగ్య పరీక్షలతో తల్లీ, బిడ్డ సురక్రితం

పీలేరు డిసెంబర్ 09 ప్రభాతవార్త :



గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా తల్లీ, బిడ్డను సురక్షితంగా ఉంచవచ్చని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా సోమవారం తలుపుల పి.హెచ్.సిలో గర్భవతులకు ఆరోగ్య పరిక్షలు, చికిత్స అందించారు. గర్భిణీ కాలంలో కనీసం నాలుగు సార్లైన వైద్యుల చేత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా పిండంలోని శారీరక లోపాలు, పిండం ఎదుగుగల, తల్లిలో రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, గుర్రపు వాతం వంటి క్లిష్ట సమస్యలు తెలుసుకుని, తగు నివారణా చర్యలు తీసుకుని సురక్షిత మాతృత్వం పొందవచ్చని అన్నారు. స్థానిక పి.హెచ్.సి లో విధులు నిర్వహిస్తున్న యస్. రెడ్డిబీ సహాయ సహకారాలతో 32 మంది గర్భవతులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, కృష్ణయ్య, ఏఎన్ఎంలు నాగవేణి, రెడ్డిబీ, సి.హెచ్.ఓ. లావణ్య, ల్యాబ్ టెక్నిషియన్ కుమార్, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ట్రాన్కో ఎస్ఇగా ఎస్.రమణ

రాయచోటి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఏపీఎస్పీడీసీఎల్, ఎస్ఇ గా ఎస్. రమణ సోమవారం రాయచోటి సర్కిల్ ఆఫీస్ నందు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు మరియు కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సభ్యత్వంతోనే పార్టీ పటిష్టం

రాజంపేట అర్బన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ నుండి సభ్యత్వం జరిగితేనే పార్టీ పటిష్టం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. రాజంపేట పట్టణం రాంనగర్ లో సోమవారం బిజెపి పోలింగ్ బూత్ ఎన్నిక నిర్వహణ జరిగింది. రామ్ నగర్ 6 వార్డ్ పోలింగ్ బూత్ 146 లో అధ్యక్షులుగా పి.మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని అనంతరం బూత్ కమిటీని వేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టపరుచుకోవాలనే ఉద్దేశంతో సంస్థాగత ఎన్నికలు ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందనిఅన్నారు. అందులో భాగంగానే సభ్యత్వము క్రియాశీలక సభ్యత్వము పూర్తయిన పోలింగ్ బూత్ లో బూత్ కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం మండల అధ్యక్షులు మండల కమిటీ నియమించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో దాదాపు ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి, మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యులు గల పార్టీ భారతీయ జనతా పార్టీ అని దాంట్లో సభ్యుల భాగస్వామ్యం వారిఅదృష్టం అన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ ,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి .సూర్యచంద్ర, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ హరిప్రసాద్ ,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్, బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు ,బూత్ కమిటీ సభ్యులుగా నారాయణ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీఠ

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు సంస్థ నందు జరుగుతున్న దివ్యాంగుల దినోత్సవ వారోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్‌కట్ చేసి దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగు అంటే ఒక సేవ అని, దివ్యాంగులకు, వృద్దులకు సేవలు అందిస్తున్న సెక్రటరీ ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలను ఎమ్మెల్యే అభినందించారు. దివ్యాంగుకు ప్రభుత్వమే కాకుండా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు ఆర్.సుబ్రమణ్యంరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

పట్టణంలో అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కురవంకలో సిసిరోడ్డుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు నాణ్యతగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజా అవసరాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సిటిఎం రోడ్డు నందు మున్సిపల్ రూములో మరమ్మత్తులకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్ గాంధీ, డిఈ, టిడిపి నాయకులు జేసిబి మధు, వరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే నివాసం వద్ద మూడు మండలాలకు చెందిన టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ కోసం దౌర్జన్యం చేస్తున్నారు

### న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు విన్నపం

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



తమకు వారసత్వంగా సక్రమించిన భూమిలో ఇతరులు ప్రవేశించి దౌర్జన్యంగా భూ ఆక్రమణకు యత్నిస్తున్నారని రైతు షేక్ కమాల్‌సాహెబ్ తెలిపారు. ఈ మేరకు భూదౌర్జన్యంపై జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కురబలకోట మండలం అంగళ్ళు రెవెన్యూ గ్రామం నందిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయితీలోని సర్వేనెంబర్ 636పైకి షేక్ భీమాబికి 4.17ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమికి పట్టా, పాసుపుస్తకాలు సైతం ఉన్నాయన్నారు. ఈమెకు కుమారులుగా ఉన్న షేక్ కమాల్‌సాహెబ్, షేక్ సుబాన్‌సాహెబ్, షేక్ మౌళాసాహెబ్, కుమార్తె షబీరాబీలు తల్లి వారసత్వంగా వచ్చిన భూమిని భాగపరిష్కారం చేసుకొన్నామన్నారు. అయితే ఇటీవల కొందరు తమ భూమిలోకి ప్రవేశించి దైర్జన్యంగా ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇదివరకు భూమికి సంబంధించి దాయాదులకు జరిగిన కోర్టు వ్యవహారాల్లో కూడా తమకే దక్కిందన్నారు. తమ భూమి విషయంపై న్యాయం చేయాలని ఆయన కోరారు. భూమి విలువ పెరగడంతో ఇతరులు దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారన్నారు.

## సైబర్ సెక్యూరిటిపై సవాళ్ళను ఎదుర్కోవాలి

కురబలకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



సమావేశంలో ప్రసంగిస్తున్న గెస్టు లెక్చరర్

సైబర్ సెక్యూరిటిపై సవాళ్ళను ఎదుర్కోవాని గెస్టు లెక్చరర్ గేట్‌వే సాఫ్ట్‌వేర్ సెల్యూషన్ కంపెని వ్యవస్థాపకులు సిఈఓ శరవణముత్తు తెలిపారు. సోమవారం మిట్స్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏ-1) ప్రభావంపై ఆయన గెస్టు లెక్చరర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ టాక్‌లు తరచూ విస్తృత వ్యక్తులు, కంపెనీలు, దేశాలపై ప్రభావం చూపుతన్నాయని తెలిపారు. సైబర్ సెక్యూరిటీలో పరిచయం చేస్తూ డిజిటల్‌ను కాపాడుకోవడానికి అవకాశాలను అందిస్తుందని అన్నారు. సంస్థలు ఏవన్ ఆదారిత పరిష్కారాలను కొనసాగిస్తుందన్న దాని సామర్థ్యంను పెంచుకోవడం, సవాళ్ళను సమతుల్యతను సాధిస్తే సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తును నిర్మించడంలో అది కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి, కోఆర్డినేటర్ ముత్తురసు, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో గంజాయి ముఠా

కురబలకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలోని కురబలకోట రైల్వే ఓవర్‌బ్రిడ్జి వద్ద సోమవారం సాయంత్రం గంజాయి ముఠాను ముదివేడు పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకొన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద గంజాయి సరఫరా, అమ్మకాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి వెళ్ళి ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరిలించారు.

## ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

రామసముద్రం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



వినతిపత్రం ఇస్తున్న వడ్డెరసంఘం నాయకులు

వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సోమవారం మండల వడ్డెర్ల సంఘం నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమం కోసం ఓబన్న ఎంతో కృషి చేశారని ఆయన జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేసేందుకు సమావేశంలో తీర్మానించామని తెలిపారు. అధికారులు స్పందించి విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుల రెడ్డప్ప, జిల్లా కార్యదర్శి వాలెప్ప, కొసంగి మునెప్ప, వెంకటరమణ, మంజు, సుబ్రమణ్యం, చిన్న వెంకటరమణ, సిద్దప్ప, ఈశ్వరప్ప, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లవీరగంగమ్మ విగ్రహ ప్రతిష్ట

నిమ్మనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

మండలంలోని వెంగలవారిపల్లె సమీపంలో ఘనంగా సోమవారం ఉదయం నుంచి శ్రీనల్లవీర గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ప్రారంభమైంది. గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాల భక్తాదులచే నిర్మించిన ఈ దేవాలయంలో గణపతిపూజ, గంగ, గోవుపూజ, రక్షాభందన్, కలశస్థాపన, మహామంగళిహారతి, తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 4గంటల నుంచి ప్రత్యేకంగా పూజలు, విగ్రహపూజ, కలశస్థాపన, క్షీరాదివాసం, మహామంగళిహారతి తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. అదే విధంగా మంగళ, బుధవారాల్లో దైవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమం నిర్వాహకులు కె.వెంకటరమణ (మగ్గప్ప), వై.చంద్రాలతో పాటు గ్రామీణులు పాల్గొన్నారు. వేద పండితులు బ్రహ్మశ్రీ, జి.లక్ష్మినారాయణస్వామి ఆధ్వర్యంలో పదిమంది వేదపండితులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో మైదుకూరు ఎమ్మెల్యే

మైదుకూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ని కడప కలెక్టరేట్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసిన మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,అనంతరం మైదుకూరు నియోజకవర్గం నందు జరుగుతున్నటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్‌కి వివరించి, మరింత అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించమని కోరగా,సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు.

## సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొంటున్న యువత

గుర్రంకొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గుర్రంకొండలో యువత చురుగ్గా పాల్గొంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నారు. సోమవారం ప్రభాతవార్తతో గుర్రంకొండ గ్రామ నాయకులైన మాజీ జన్మభూమి కమిటీ సభ్యులు ఫర్వేజ్‌అహ్మద్, మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ జమీర్‌ఖాన్, గ్రామ నాయకులు ప్రముఖ వ్యాపారి బాబ్జాన్‌లు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకూ సుమారు 20 మందికి పైగా యువతకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించి నమోదు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఫర్వేజ్‌అహ్మద్ తెలిపారు. గ్రామంలోని ప్రజల సమస్యలను కూడా పరిష్కరించడంలో ముందుండి సత్వర పరిష్కార మార్గాలు చూపిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు.

## ఎలక్షన్ సిబ్బందికి శిక్షణా తరగతులు

సుండుపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

సుండుపల్లి మండలంలోని కృష్ణారెడ్డిచెరువు, గునేటివాగు, ఊటచెరువు, పించ ప్రాజెక్ట్‌లకు 14.12.2024వ తేదిన నీటి సంఘాల ఎలక్షన్ జరుగు తున్న నేపథ్యంలో ఎలక్షన్ సిబ్బంది కి ఒకరోజు 10.12.2024 ఉదయం 11 గం నుండి 1.00 వరకు శిక్షణ ఇస్తున్నట్లు అసిస్టెంట్ ఎఇఈ నాగేంద్ర నాయక్ తెలియజేసారు.

## విద్యుదాఘాతంతో వెల్డర్ మృతి

మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త.

విద్యుత్ ఘాతంతో ఓ వెల్డర్ మృతి చెందిన విషాదకర సంఘటన సోమవారం కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం తరిగొండకు చెందిన షేక్ సాధిక్ భాష (28) వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను సోమవారం కురబలకోట మండలంలోని ఎర్రమద్ది వారిపల్లెలో గొర్రెల షెడ్డుకు వెల్డింగ్ పనులు చేయడానికి వెళ్ళాడు. వెల్డింగ్ చేస్తున్న సమయంలో షెడ్డు పైనే వెళుతున్న విద్యుత్ వైర్లు తగిలి షాక్ గురయ్యాడు. అక్కడే ఉన్న మరో ముగ్గురి యువకులకు కరెంట్ షాక్ కొట్టి మొత్తం నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన డాక్టర్లు సాదిక్ భాష అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. కేసు నమోదు చేసి దయాప్ చేసినట్లు ముదివేది ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

## వేమలూరులో రెవెన్యూ సదస్సు

అట్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :



రైతుల భూసమస్యల పరిష్కారమే అజెండాగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సులు సోమవారం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, విఆర్ఓ సుబ్బన్న, బండయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైకాపాపై దుష్ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

కడప కార్పోరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్ట్ వెనుక వైపు జలాలను పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ జిల్లాలతో పాటుగా కడప జిల్లాకు నీటిని తరలించే కార్యక్రమాలు ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేశారని కార్పొరేటర్లు షఫీ, బసవరాజు, అజంతుల్లాలు గుర్తు చేశారు. సోమవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ సోమశిల బ్యాక్‌వాటర్‌ను కడప నగరానికి తేవడానికి ప్రయత్నాలు కూడా చేశారని చెప్పారు. అలాగే గత జగన్ పాలనలో బ్రహ్మం సాగర్ నుంచి కడప నగరానికి శాశ్వత నీటి పరిష్కారానికి ప్రణాళిక సిద్ధమైందని, టెండర్లు అయ్యాయని, వర్క్ ఆర్డర్ కూడా అయిందన్నారు. కానీ టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎం.కిరణ్, అరిఫుల్లా, మల్లికార్జున, చంద్రహాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, బండి ప్రసాద్, వెల్లాల రామకృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రెడ్డి ప్రసాద్, సుబ్బరాయుడు, గౌస్ బాషా, శివ కోటిరెడ్డి, బాలస్వామి రెడ్డి, ఐస్ క్రీమ్ రవి, మక్బూల్ బాషా, షంషీర్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అలుగు వంక పూడికను తొలగించిన ఆకుల కృష్ణయ్య

మైదుకూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశం మేరకు 21 వ వార్డు ఇంచార్జీ, మాజీ మాధవరాయ దేవస్థానం చైర్మన్ ఆకుల క్రిష్ణయ్య, మున్సిపాలిటీ 21వార్డు లోని కాలని వాసులకు అలుగు వంక మురికి నీరు వస్తున్న విషయాన్ని ప్రజలు తెలియజేయడంతో సొంత నిధులతో అలుగు వంక పూడికను దగ్గరుండి జెసిబి సహాయంతో తొలగించారు. వారికి కాలని వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాదం.రమణ,భూమిరెడ్డి ప్రసాద్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత డీలర్లకు నియామక ప్రక్రియ

సుండుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

సుండుపల్లి మండలంలో 13 చౌక దుకాణాలకు శాశ్వత డీలర్లగా నియమించుటకు రాజంపేట సబ్ కలెక్టర్ నదియాదేవి ఉత్తర్వులు మేరకు సుండుపల్లి మండలం లో (1).మడితాటి వాండ్లపల్లి బిసి సి వుమన్, ,(2).గుంతరాచపల్లి ఎస్సీ, జనరల్, (3).పెద్దబలిజపల్లి , బిసి డి ఉమన్, (4)సిద్ధారెడ్డిగారిపల్లి ఈడబ్ల్యూఎస్, (5).వానరాచపల్లి, ఎస్సీ జనరల్, (6). జి కె రాచపల్లి , ఓసి జనరల్, (7).జంగంపల్లి ఎస్టి జనరల్, (8).రాయవరం ఓసి, (9).నంద నాయక్ బిడికి, ఓసి, (10).దిన్నెల బిసిడి (11). పెద్దినేని కాల్వ రెడ్డివారి పల్లి బి సి ఏ ఉమెన్, (12).కొనంకివాండ్ల పల్లి ఓసి, అభ్యర్థులు అప్లై చేసుకోవాలన్నారు. అప్లై చేసుకుని అభ్యర్థులు 18 సంవత్సరాలు నిండి 40 సంవత్సరాల లోపు వయసు కలిగి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి ఉన్న అభ్యర్థులు సంబంధిత దరఖాస్తు ఫారం ను తీసుకొని 15 డిసెంబర్ 2024 తేదీ లోగా సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించవలెనని సుండుపల్లి డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న తెలియజేసారు.

## ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపునకు వినతి పత్రం

సుండుపల్లి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



ఎన్డీయే కూటమి ప్రభుత్వం మామిడి మరియు పండ్ల తోటల పంటలకు సంబంధించి రైతులు ప్రతి ఎకరాకు రూ. 2250లు ఇన్సూరెన్స్ కట్టుకోమని తెలియజేశారనీ రైతు సేవ సంఘం అధ్యక్షులు సుబ్బరామరాజు, జనసేన పార్టీ నాయకులు రామా శ్రీనివాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా మామిడి తోటల పంటలకు తెగులు సోకి రైతులకు ఆదాయం లేకుండా పోయింది. ప్రజలు దీనవస్థలో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించమని ప్రభుత్వానికి తెలియచేయమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, రాష్ట్రతెలుగుదేశం ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు నాయకులు ఆనంద్ నాయక్, సుబ్బారాయుడు, జయరామ్, ప్రతాప్ రెడ్డి, రైతు సేవా కేంద్రం కార్యాలయ సిబ్బంది రైతులు,తెలుగుదేశం, జనసేన, బీజేపీ,నాయకులు,అన్నదాతలు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన స్కీము పై అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ దానికి తగ్గట్టు బిల్లులు వస్తున్నాదంతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమకు వచ్చే తక్కువ సంపాదనలో అధిక బిల్లుల నుంచి కొంత ఊరట కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త బిజిలీ యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద గృహ వినియోగదారులకు రాయితీతో ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఇంటిపైకప్పు పై కనీసం 10 చదరపు మీటర్లు లేదా 100 చదరపు అడుగులు కలిగిన స్థలంలో ఒక కిలో వాట్ సామర్థం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు ఒక కిలో వార్డుకు సంబంధించిన సోలార్ ఏర్పాటుకు 90వేల ఖర్చు అవుతుండగా ప్రభుత్వం 30 వేల రూపాయలు రాయితీ కల్పిస్తుంది అన్నారు రెండు కిలోవాట్లకు 1,40,000 అవుతుండగా 60000 రాయితీ కల్పిస్తుందన్నారు. మూడు కిలోమీటర్లకు 78,000 రాయితీ కల్పిస్తుందని తెలిపారు ఈ పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకునే వారికి బ్యాంకుల నుంచి అతి తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ పథకాన్ని వినియోగించుకునేవారు https://www.pmsuryaghar.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ గా సోలార్ నుండి ఏ విధంగా విద్యుత్తు ఉత్పత్తి అవుతుందో అనే విషయాన్ని సనా ఎంటర్ప్రైజెస్ వెండర్ వారు వివరంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజి శ్రీనివాసుల రెడ్డి నార్త్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జబ్బార్, సోలార్ వెండర్లు ప్రజలు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్లకు మేకలకు నట్టల నివారణ మందులు వేయని వైనం



లక్కిరెడ్డిపల్లి డిసెంబరు 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు మేకలు ఆరోగ్యకరంగా ఉండేందుకు సంవత్సరానికి రెండుసార్లు నట్టల నివారణ టీకాలు వేస్తారు అయితే ఈ నవంబర్ మాసంలో ఎక్కువగా తుపానులు వల్ల వర్షాలు ఎక్కువగా కురిశాయి దీంతో చిన్న జీవాలకు నట్టల నివారణ టీకాలు వెయ్యాలి నవంబర్ వాసంలో 16వ తేదీ నుంచి నవంబర్ 31 తేదీ వరకు ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయాలి అయితే లక్కిరెడ్డిపల్లి మండలంలో నవంబర్ 16వ తేదీన మద్దిరేవుల వంకగడ్డ రాచపల్లిలో మాత్రం ఏర్పాటు చేసి ఓ 20 జీవాలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు మళ్లీ ఏ గ్రామంలో గాని పశువైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలకు గాని మేకలకు గాని నట్టల నివారణ వందలు వేసిన పాపాన పోరు అయితే రికార్డులు ప్రకారం అన్ని గ్రామాలలో నట్ల నివారణ మందులు వేశామని అధికారులు చెబుతున్నారు మండల వ్యాప్తంగా గొర్రెలు మేకలు 79,000 జీవాలు ఉన్నాయి అందులో 70 291 జువాలకు నటన నివారణ మందులు వేశామని అధికారులు చెబుతున్నారు గ్రామాలకు వెళ్లి గొర్రెల రైతలను విచారించగా ఎవరే గారి మన గ్రామంలో రాలేదని మా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయలేదని జీవాల రైతులు చెబుతున్నారు. ఈ నట్టల నివారణ మందులు ఒక్కొక్క జీవంకు ఆరు రూపాయలు వస్తుందని ఇక్కడే గాని గ్రామాలలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయలేదని గొర్రె కాపరులు చెబుతున్నారు. లక్కిరెడ్డిపల్లె సమీపంలోని అనంతపురం హరిజనవాడలోని శివయ్య అనే రైతుకు 50 గొర్రెలు ఉన్నాయి ఒక్క గర్రెగుడక ఎంతవరకు నట్టల నివారణ మందులు వేయలేదని చెబుతున్నారు చౌటుపల్లి గొల్లపల్లిలో 500 పైగా గొర్రెలు ఉన్నాయి ఒక్క గొర్రె కు కూడా నట్టాల నివారణ మందులు వెయ్యలేదని గొర్రెల కాపరులు వెంకటనారాయణ రామయ్య వెంకటకృష్ణయ్యలు తెలిపారు. ఇది ఇలా ఉండగా పశు వైద్య అధికారులు ఎక్కడ గాని వైద్య శిబిరాలు పెట్టకుండా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయకుండా రికార్డులు చూపిస్తున్నారనీ గొర్రెల కాపరులు అంటున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు నట్టల నివారణ టీకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని పశువుల రైతులు కోరుతున్నారు. పశువర్దక శాఖ ఏడిఏ సుధీర్ బెనర్జన్ వివరణ కోరగా అన్ని గ్రాఆలల్లో క్యాంపులు పెట్టాం. మండలంలో అన్ని గ్రామాలల్లో నట్టలనివారణ క్యాంపులు ఏర్పాటు చేశాం 70 వేల జీవాలకు మందులు వేశాం, సమారారం కావాలంటే పేపర్లు తెచ్చుకోండి ప్రింట్ ఇస్తాం మాదగ్గర పేపర్లులేవు అని సమాదానం ఇచ్చారు.



ఏఅధికారి మా గొర్లకు మందులు వెయలేదు

వెంకటనారాయణ గొల్లపల్లె అనంతపురం. నాకు 50 గొర్రెలు ఉన్నాయి. గొర్రెలు పెంచుకొని జీవనం సాగిస్తన్నా గొర్రెలకు ఏ రోగాలు వచ్చిన డబ్బులు పెట్టి మందులు కొనుగోలు చేసి జీవాలను 2 బతికించుకుంటున్నా ఏ అదికారి మా జీవాల వద్దకు రాలేదు మా జీవాలకు నట్టలనివారణ మందులు వెయ్యలేదు. ఈ వర్షాకాలం జీవాలు మెత్తపడ్డాయి ఎవరు ఇంటివద్దకు రాలేదు ఏ మందులు వెయలేదు.

# వర్షంతో రైతున్నకు కష్టాలు

రాజుపాళెం, డిశంబరు 09, ప్రభాతవార్త.

మండల పరిధిలోని గ్రామాలలో అధిక విస్తీర్ణంలో సాగుచేసిన వరి, మినుము, శెనగ పంటల రైతులకు ఇటీవల రెండు రోజులుగా కురిసినవర్షం కష్టాలను వెంటబెట్టుకొని వచ్చి నష్టాలను మిగిల్చినది. వరిపంట పండి కోత సమయంలో, మినుము పంట కూడా నూర్పిల్లు మొదలైన తరుణంలో, రబీసాగులో శెనగ పంట మంచిపెరుగదల దశలో పూతకు వచ్చే పైరులో పులుపు కారిపోవటంతోపాటు పైరు భూమికి అతుక్కుపోవటం వలన పైర్లు దెబ్బతిని రైతులకు నష్టాలను మిగల్చటంతోపాటు కష్టాలపాలు చేసినది వర్షం అని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై వ్యవసాయశాఖ అధికారి శివరామ్రకిష్టారెడ్డి దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఉన్నతాధికారులకు తెలిజేస్తామన్నారు. రెండురోజులుగా కురిసిన వర్షం మంచి దిగుబడి వస్తుందని వరిరైతులు ఆశాభావంతో ఉన్నవారికి నిరాశను మిగిల్చినది, పంట పడిపోయినది దాన్యం దెబ్బమతినకుండా కాపాడుటకు అధిక ప్రయాసతో,అధిక వ్యయంతో కూలీలతో వరిపంటను కట్టలు కట్టి నేలకొరిగిన పంటను నిటబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.మినుము పంట వర్షాబావంతో ఆశించిన దిగుబడిలేక చతికలబడిన మినుము రైతును మరింత వెనక్కి నెట్టిందని,రభీలో సాగుచేసిన శెనగ పంట ఏపుగా పెరిగుతున్న దశలో పైరును నేలమట్టంచేసి పంటకు పులుపే ప్రదానం అయిన పులుపు కారిపోవటంతో పూతదశలో ఆశించినంతగా పూతకాత వస్తుందోలేదోనని ఆందోళనలో శెనగరైతులు ఉన్నారు. ఇలా మండలంలోని ప్రతి గ్రామంలో రైతాంగం సాగు చేసిన పలురకాల పంటలకు నష్టం మిగిల్చిన వర్షంతో కుదేలు అవుతున్నాడు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని కష్టాలలో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



నేలకొరిగిన వరిపంటను కట్టలు కట్టిన దృశ్యం

## కమిషనర్‌పై చర్యలు తీసుకునేందుకు
# బార్ అసోసియేషన్ తీర్మాణం



బద్వేలు, డిసెంబర్09 ప్రభాతవార్త :

పట్టణంలోని శివాలయం రోడ్డు సమీపంలోని ఓ స్థలంలో వివాదం రావడంతో కమిషనర్ చొరవతీసుకుని ఆదివారం జేసీబీతో స్థలంలో ఉన్న బేసు మట్టం పగులకొట్టడంపై న్యాయవాది శ్రీధర్‌నాయుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో ఆయన బార్ అసోసియేషన్‌ను సంప్రదించగా, అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసి కమిషనర్‌పై చర్యలు తీసుకునేందుకు తీర్మాణం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా ఆదివారం పూట జేసీబీతో అనుమతులు ఉన్న కట్టడాలు కూల్చివేశారని శ్రీధర్ నాయుడు తెలిపారు. దీని ఆధారంగా కమిషనర్ నరసింహారెడ్డిపై చర్యలు తీసుకునేందుకు అవసరమైతే పరువునష్టం దావా వేసేందుకు బార్ అసోసియేషన్ తీర్మాణం చేసింది. మంగళవారం న్యాయవాదులంతా విధులు బహిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## ఆవోపా జిల్లా కమిటీ ఎన్నిక

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 09 ప్రభాతవార్త :

ఆవోప జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అందులో భాగంగా ఆవోప జిల్లా కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా జొన్నలగడ్డ శ్రీధర్ సెక్రెటరీగా పత్తి రాఘవేంద్రరావు జాయింట్ సెక్రెటరీగా గొల్లమండల వేణుగోపాల రామకృష్ణ జాయింట్ సెక్రెటరీగా బచ్చు సురేష్ బాబు ఈసీ మెంబర్స్ గా యల్లనూరు వెంకటరమణ పబ్బతి సత్యనారాయణ లను వాసవి మాత సన్నిధిలో అవోప స్టేట్ కమిటీ చప్పరపు సుబ్బారావు, మరియు అవోపా అధ్యక్షులు నూకల రెడ్డయ్య సెక్రెటరీ సి.వి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ బైసాని కార్తీక్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు, నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న ఆర్యవైశ్యులకు దాతల సహాయ సహకారాలతో అన్ని విధాలుగా అవసరమైన మౌలిక వస్తువులను ఏర్పాటు చేయడంలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అవోప మహిళా విభాగ అధ్యక్షురాలు సముద్రాల మాధవి లత సెక్రెటరీ పెసల శ్రీవాణి స్పీకర్ సుప్రజ తో పాటు పలువురు పాల్గొన్నారు



## కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ రాజీనామా

బద్వేలు, డిసెంబర్09 ప్రభాతవార్త :



పట్టణంలోని పోరమామిళ్ల రోడ్డు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి పాటుపడిన మార్కెట్ ప్రెసిడెంట్ దర్మిశెట్టి అశోక్ రాయల్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. అనేక సంవత్సరాలుగా మార్కెట్ ప్రెసిడెంట్‌గా తనదైన శైలిలో సేవలందించి వ్యాపారుల మన్ననలు పొందడమే కాకుండా అనేక సంవత్సరాలు తిరుమల శ్రీవారి ఆలయ అన్నదానానికి కూరగాయలను తరలించడంతో పాటు పలు సేకార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టణంలో పలువురి మన్ననలు పొందిన అశోక్ గత కొన్ని కారణాలు మరియు సభ్యుల సహకారం కొరవడడడంతోనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి
# ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు

బద్వేలు, డిసెంబర్ 9 , ప్రభాతవార్త

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ పునఃప్రతిష్ట కుంబాభిషేకం మహోత్సవములు ఆలయ కమిటీ నిర్వాహకులు రాగిమాను ప్రతాప్ కుమార్, మునె య్య ,శ్రీనివాసులు, వేణు తో పాటు పలువురి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పున ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. జిల్లాకే తలమానికంగా ఆలయ నిర్మాణం చేపట్టడంతో పలువురు భక్తులు ఆలయ నిర్మాణాన్ని తిలకించేందుకు తరలివస్తున్నారు. దాదాపు రెండు కోట్ల వ్యయంతో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి..వేద పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ శత చండి, శత రుద్ర యాగ, సహిత శ్రీ విజయ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పంచ కలశ, ధ్వజ సహిత, శ్రీ అయ్యప్ప స్వామి పూనా విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు అద్భుతంగా జరుగుతున్నాయి. సోమవారం కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి ప్రాతఃకాల పూజ, చండీ పారాయణం, రుద్రాభిషేకం, హోమం, జప పారాయణం, క్షీరాధివాసము, దీక్ష హోమము, ఆవాహిత దేవత హోమములు తదితర పూజా కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు.



# మాజీ సైనికుడు ఆత్మహత్యాయత్నం

### తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత
### న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

భూ సమస్య పరిష్కారం కోసం మాజీ సైనికుడు ఆర్.రామచంద్ర సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఘటన తెలుసుకొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాజీ సైనికునికి న్యాయం చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. పట్టణంలోని భువనేశ్వర్ నగర్‌లో నివాసం ఉంటున్న మాజీ సైనికుడు రామచంద్ర 22ఏళ్ళ పాటు సైన్యంలో పనిచేసి 2005లో పదవీవిరమణ పొందాడు. ప్రభుత్వం మాజీ సైనికుల కోటా కింద కొంత భూమిని కేటాయించడంలో భాగంగా రామచంద్రకు రూరల్ మండలం వెంగప్పకోట గ్రామ పంచాయితీ సర్వేనెంబర్ 89లో 2.30ఎకరాల భూమిని కేటాయించి పట్టా పాసుపుస్తకాలు ఇచ్చింది. ఆ భూమిలో కొన్నేళ్ళ పాటు సాగు చేసుకొంటూ బ్యాంకు రుణాన్ని కూడా పొందాడు. 2020లో అతడు అనారోగ్యంకు గురికావడంతో వైద్య చికిత్సలు చేసుకొంటూ ఇంటి వద్ద ఉండిపోయాడు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు 2023లో భూమిని ఆన్‌లైన్ నుంచి తప్పించి వన్‌బీ లేకుండా చేశారు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ సైనికుడు భూమివద్దకు వెళ్ళగా రెవెన్యూ అధికారులు అడ్డుకొని వెనక్కి పంపారు. దీంతో ఆ మాజీ సైనికుడు అధికారులు చుట్టూ తిరిగి భూమిని ఆన్‌లైన్ చేసి ఇవ్వాల్సిందిగా పలుమార్లు కోరాడు. సిఎంఓ కార్యాలయంకు కూడవెళ్లి మొరపెట్టుకొన్నాడు. సబ్‌కలెక్టర్, తహశీల్దార్‌లకు పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ప్రయోజనం లేకపోవడంతో సోమవారం తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి తహశీల్దార్ ఖాజాబీని నిలదీశారు. సరైన సమాధానం లేకపోవడంతో అక్కడే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకొన్న పోలీసులు బాధితున్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాజీ సైనికుని ఇంటికి వెళ్ళి రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానంటు తెలిపారు. మాజీ సైనికుడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం ఘటన పట్టణంలో సంచలనం సృష్టించింది.

## జేఎన్‌టియు సౌత్‌జోన్ జట్టుకు ఆదిత్య విద్యార్థి

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

జేఎన్‌టియు ఏ సౌత్‌జోన్ ఫుట్‌బాల్ జట్టుకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి శశికుమార్ ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. కళాశాలలో బిటెక్ ఈసిఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల కుప్పంలో జేఎన్‌టియుఏ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటి ఫుట్‌బాల్ ఎంపికల్లో విద్యార్థి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. కళాశాల చైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎన్.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

## వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులకు అవార్డులు



వేంపల్లి, డిసెంబరు 9, ప్రభాతవార్త :

జాతీయస్థాయి నృత్యోత్సవాలలో వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ కు నంది అవార్డుల పంట పండింది. ఈనెల 7న రాజమహేంద్రవరం(రాజమండ్రి)లో శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం నందు శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం వారు నిర్వచించిన జాతీయ స్థాయి నృత్యోత్సవాలలో వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రతిభను చూపి నంది అవార్డులను కైవసం చేసుకున్నారు. నాట్య గురువు డి. చిన్నమాస్టర్‌ను, పాల్గొన్న విద్యార్థులు పి. మిధునశ్రీ, ఎ.మనస్విత, కె. హిమబిందు, ఎస్.సిద్ధ లక్ష్మి , ఎన్. అనిత సి.గంగా వెన్నెల,ఎ.గణేష్, టి. బద్రీనాథ్, బి.బాలయోగి, ఎస్. సైపుల్లాలను పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి, డైరెక్టర్ చైతన్య రెడ్డి అభినందించి తమ పాఠశాల విద్యార్థులు నృత్యంలో సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

వేంపల్లి, డిసెంబరు 9, ప్రభాతవార్త :

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వేంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో వి. సునీత అన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం వేంపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యం లో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు బాల్య వివాహాలు, లైంగిక వేదింపులు, కిశోర వయసులో పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించటం జరిగినది. బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో ఆక్ట్2012 గురించి తెలియ చేసి గ్రామ స్థాయిలో ఏమైనా పిల్లలకు సమస్యలు ఎదురైనట్లయితే సచివాలయం మహిళా పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చని, లేదంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వచ్చని తెలిపారు. పిల్లలకు కూడా జీవించే హక్కు, సమానత్వపు హక్కు, చదువుకునే హక్కు, భద్రత,సంరక్షణ హక్కులు ఉన్నాయని కావున పిల్లలను సంరక్షించాలని వారికి కల్పించిన హక్కులను, రక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం తీసుకోవాల్సి ఉందని తెలిపారు. కౌమారదశలో రక్త హీనతను నివారించుటకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్డు, ఐరన్ ఎక్కువగా లభించే ఆకు కూరలను, ఖర్జూరం, బెల్లం వంటి పదార్థములను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుగుణమ్మ, టీచర్ అయేషా భాను, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న, విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే పిల్లలతో అరటి, దానిమ్మ, నిమ్మ, బొప్పాయి మొక్కలను నాటించారు.



## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

## బిసి భవన్ ఏర్పాటు చేయాలని మంత్రి సవితకు విజ్ఞప్తి



ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త

నియోజకవర్గంలో అధిక శాతం బీసీలు ఉన్నారని అందుకే ప్రొద్దుటూరులో బీసీ భవన్ ఏర్పాటు చేయాలని బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మకు విజ్ఞప్తి చేశారు. సోమవారం దొరసానిపల్లెలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులలో హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి సవితను బీసీ ప్రజా చైతన్య సమాఖ్య బృందం కలిసి వినతి పత్రం అందించారు. బీసీల సంక్షేమం అభివృద్ధి కొరకు ప్రొద్దుటూరులో బీసీ భవన్ ఏర్పాటుకు చాలా ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నామని దాని ప్రభుత్వాలు బీసీల పట్ల వివక్షత చూపుతున్నాయన్నారు. బీసీలకు కుల కార్పొరేషన్ పదవులు తప్ప ఇతర పాలనపరమైన కార్పొరేషన్ పదవులు ఏవి ఇవ్వకపోవడం వెనక బీసీల పట్ల వివక్షత పాటించినట్లేనని తాము భావిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్రంలో కుల కార్పొరేషన్ పదవులు కాకుండా ఇతర కార్పొరేషన్ పదవులకు చైర్మన్లుగా బీసీలను నియమించాలని వారు కోరారు.

## హైస్కూల్‌కు క్రీడా సామాగ్రి వితరణ

పుల్లంపేట: డిసెంబర్ 9 (ప్రభాత వార్త)

పుల్లంపేట మండలం టి.కమ్మ పల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన సీతమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు గూడూరు సుబ్బరాయుడు నాయుడు పదివేల రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రిని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవితకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ కా పేర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ గుడారు సుబ్బరాయుడు నాయుడు తన తల్లి గుడారు సీతమ్మ పేరిట ట్రస్టు స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. డాక్టర్ గా పాండిచ్చేరిలో ఉంటూ తన గ్రామంలోని కాకుండా రాష్ట్రస్థాయిలో అనారోగ్యంతో బాధపడుతున్న టువంటి వారికి చాలామందికి సహాయం చేయడం జరుగుతుందన్నారు .ఇది మా టేకమ్మపల్లి గ్రామానికి గర్వకారమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటార్నిగత బహుమతులు అందజేస్తూ వస్తున్నారని వివరించారు. విద్యార్థులు ఈ క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి నాయుడు ,వెంకటనారాయణ నాయుడు, సుబ్బరాయుడు, పాఠశాల ఉపాధ్యాయుల రమణారెడ్డి ,సయ్యద్ హుస్సేన్ ,బాల నరసింహులు గిరిధర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బలిజ,కాపు,తెలగ
## ఆత్మీయ సమావేశం విజయవంతం చేయండి



బద్వేలు అర్బన్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త);

22వ తేదీన కడప పట్టణంలోని మేడా కళ్యాణ మండపంలో జరగబోయే బలిజ, కాపు, తెలగ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలి శెట్టి హరి ప్రసాద్, కడప కార్పొరేటర్ బండి బాబు లు కోరారు. సోమవారం బద్వేల్ పట్టణంలోని బలిజ సేవా సంఘం కార్యాలయనికి విచ్చేసి సభ్యులందరికీ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. అనంతరం వారితో పాటు బద్వేలు బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య లు మాట్లాడుతూ కాపు భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని మరియు భవనానికి కావాల్సిన నిధులను సమకూర్చడం, కాపు కార్పొరేషన్ కింద ప్రతి ఒక్కరికి లోన్లు వచ్చేలా ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. బలిజల అభివృద్ధి కొరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి బలిజ సోదరుడు పాల్గొ విజయవంతం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా బలిజ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ గంధం ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కొరపాటి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి కొంకుల రమణ, డా. కొంకుల రాంబాబు, మాజీ బలిజసంఘం అధ్యక్షుడు (డివి) వెంకటేశ్వర్లు ,నానబాల వెంకటేశ్వర్లు, లకిడి విజయభాస్కర్, కొంకుల రవి, కాలవపల్లి సర్పంచ్ శ్రీను, బాసికాల శ్రీనివాసులు, పెద్ది సుధాకర్, కె.ఆర్ తరపున గుర్రాలహరి, తోట రాము,బలిజ సంఘం సభ్యులు తదుతరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రధానం

రాజంపేట అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రాజంపేటలోనిఅన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న స్వర్ణ సురేఖకు జె.ఎస్ యూనివర్సిటీ (షికోహబాద్, ఫిరోజాబాద్, ఉత్తరప్రదేశ్ ) పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వీ నారాయణ తెలియజేశారు. ది ఫ్యూచర్ ఆఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్ ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజస్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని చెప్పారు. ఈమె డాక్టర్ దుగ్గిరాల శరత్ బాబు ఆధ్వర్యంలో ఈ పీ.హెచ్.డీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఆమె పరిశోధన వైద్య రంగంలో వ్యాధుల నిర్ధారణ వేగం, ఖచ్చితత్వం, నూతన ఔషధాలు, చికిత్సా పద్ధతుల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.